# సాక్షి
## అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం । 20 । అక్టోబర్ । 2022






### 'చదువే నీ ఆయుధం.. చేరుకో గమ్యం' ప్రీ రిలీజ్

అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ చేతుల మీదుగా ప్రారంభం

IIలో



### సకాలంలో రోగులకు వైద్యసేవలు

IIలో

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు.

### స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా శ్రీనుకుమార్

చింతూరు: పోలవరం భూసేకరణ కార్యాలయం చింతూరు యూనిట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా జి.శ్రీనుకుమార్ నియమితులయ్యారు. ఏలూరు జిల్లా కేఆర్‌పురం ఐటీడీఏ పీవోగా పనిచేస్తున్న ఈయనను పోలవరం భూసేకరణ కార్యాలయం చింతూరు యూనిట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది.

# రెండేళ్లలో 2006 కొలువులు

**జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాలు గిరి యువత జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి. ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలకు పోటీపడి కొలువులు సాధిస్తున్నారు. కుటుంబాలకు ఆర్థిక ఆసరాగా నిలుస్తున్నారు. రెండేళ్లలో 2006 మంది కొలువులు సాధించారు.**

- గిరి యువతకు వరంలా జాబ్‌మేళాలు
- ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలకు పోటీ పడుతున్న గిరియువత
- మంచి ఫలితాలు సాధిస్తున్న జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ



పాడేరులో జాబ్‌మేళాకు హాజరైన గిరిజన అభ్యర్థులు

**సాక్షి,పాడేరు:** జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులకు నిర్వహిస్తున్న జాబ్ మేళాలు వరంగా మారాయి. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ 2021 నుంచి వీటిని పెద్ద ఎత్తున నిర్వహిస్తోంది. కోవిడ్ సమయంలో మాత్రం రెండేళ్లపాటు నిలిచిపోయాయి. దీని ప్రభావం తగ్గిన వెంటనే మళ్లీ ప్రారంభించింది. గత రెండేళ్లలో ఆరు మెగా జాబ్‌మేళాలను నిర్వహించింది. సుమారు 2006 మంది గిరి యువతీ యువకులకు పలు ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించింది.

**కొత్త జిల్లా తరువాత..**

అల్లూరి సీతారామరాజు జిల్లాగా ఏర్పడిన తర్వాత రంపచోడవరంలో రెండు మినీ జాబ్‌మేళాలు నిర్వహించారు. వీటిలో అపోలో ఫార్మసీ, మదర్ అండ్ ఫాదర్ నర్సింగ్ సర్వీసెస్, ఎస్‌బీఐ కార్డ్స్, వరుణ్ మోటార్స్, పేటీఎం సర్వీసెస్, దక్కన్ కెమికల్స్, అరబిందో ఫార్మా స్యూటికల్స్, హెటిరో డ్రగ్స్, నవత రోడ్ ట్రాన్స్‌పోర్టు, ఎంఎస్ఎన్ ల్యాబరేటరీస్, మోహన్ స్పిన్‌టెక్స్ వంటి కంపెనీలు పాల్గొన్నాయి. మంచి వేతనాలతో వీటిలో నిరుద్యోగులు ఉద్యోగాలు పొందారు.

- టెన్త్ నుంచి ఇంటర్, డిగ్రీ, డిప్లమో, పలు టెక్నికల్ అభ్యర్థులదరికి జాబ్‌మేళాలు ఎంతో దోహదపడ్డాయి.
- నర్సింగ్, ఫార్మసీ కంపెనీల్లో మంచి వేతనాలతో కూడిన ఉద్యోగాలు కావడంతో ఆ పోస్టులకు కూడా గిరిజన అభ్యర్థులు పోటీ పడ్డారు.
- జాబ్‌మేళాలను సద్వినియోగం చేసుకున్న అభ్యర్థులంతా తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో ఉద్యోగాల్లో చేరి వారి కుటుంబాలకు ఆర్థిక ఆసరాగా నిలిచారు.
- 2021 అక్టోబర్‌లో అరకులోయలో నిర్వహించిన జాబ్‌మేళాకు 11 కంపెనీలు పాల్గొన్నాయి. సుమారు 706 మంది గిరి యువతీ యుకులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా, 203 మంది ఉద్యోగాలు పొందారు.
- ఈ ఏడాదికి సంబంధించి చింతపల్లిలో నిర్వహించిన జాబ్‌మేళాలో 19 కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూల్లో 2100 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. వీరిలో 875 మంది ఉద్యోగాలు సాధించారు.
- పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించిన జాబ్‌మేళాలో 11 కంపెనీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించాయి. 1600 మంది హాజరుకాగా 850 మంది ఉద్యోగాలు పొందారు.
- రంపచోడవరంలో రెండు దఫాలుగా నిర్వహించిన జాబ్‌మేళాల్లో 69 మంది ఉద్యోగాలు పొందారు.
- అరకులోయలో నిర్వహించిన మినీ జాబ్ మేళాలో 38 మంది ఉద్యోగాలు పొందారు.

### రూ.21 వేల వేతనంతో ఉద్యోగం



ఐటీఐ పూర్తి చేసి ఖాళీగా ఉన్నా. జాబ్‌మేళా ఎంతో మేలు చేసింది. నైపుణ్యాభివృద్ధి సంస్థ పిలుపు మేరకు అరకులోయలో నిర్వహించిన జాబ్‌మేళాకు హాజరయ్యాను. అలెస్టెమ్ పరిశ్రమలో రూ.21వేల వేతనంతో ఉద్యోగం పొందాను. అన్ని సౌకర్యాలతో మంచి ఉద్యోగం చేయడం సంతోషంగా ఉంది. ప్రైవేటు సెక్టార్‌లో కూడా ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవడంతో కుటుంబానికి ఆర్థిక ఆసరా ఏర్పడింది.

– **కొర్ర గోపాల్**, చంపగుడ గ్రామం, డుంబ్రిగుడ మండలం

### విజయవంతంగా జాబ్‌మేళాలు



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రైవేటు సెక్టార్లలోను మంచి ఉద్యోగాల భర్తీకి జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ కృషి చేస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో అనేక పేరొందిన కంపెనీల్లో మంచి జీతాలతో కూడిన ఉద్యోగాల ఖాళీలను గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేస్తుండడం సంతోషంగా ఉంది. ఇప్పటి వరకు 2006 మందికి ఉద్యోగాలు కల్పించాం. ఈ నెల 21న మారేడుమిల్లిలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నాం.

–**పి.రోహిణి**, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి

## ఆకాంక్ష జిల్లాల జాబితాలో మన్యం, అల్లూరి

**అరకు ఎంపీ గొడ్డేటి మాధవి**



సమావేశంలో పాల్గొన్న అరకు ఎంపీ మాధవి

**కొయ్యూరు:** మన్యం పార్వతీపురం, అల్లూరి జిల్లాలు ఆకాంక్ష జిల్లాల జాబితాలో చేరాయని అరకు ఎంపీ మాధవి తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. గతంలో కేంద్రమంత్రి స్మృతి ఇరానీని కలిసి అందించిన లేఖ మేరకు నీతి అయోగ్ నిర్వహించిన సమావేశంలో ఆకాంక్ష జిల్లాల జాబితాలో వాటిని చేర్చారన్నారు. రెండు జిల్లాలు వెనుకబడి ఉన్నందున అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని లేఖలో పేర్కొన్నట్టు చెప్పారు. ఆరోగ్యం, పోషకాహారం, విద్య, వ్యవసాయం, నీటి వనరులు, ఆర్థిక చేరిక, నైపుణ్యాభివృద్ధి, మౌలిక సదుపాయాలు తదితర సౌకర్యాలు అందుతాయన్నారు.

**విదేశీ వ్యవహారాల కమిటీ సమావేశంలో..**

అరకు ఎంపీ మాధవి బుధవారం ఢిల్లీ నిర్వహించిన విదేశీ వ్యవహారాల కమిటీ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు.

## పందిరిమామిడి శాస్త్రవేత్తలకు ఉత్తమ పురస్కారాలు



అవార్డు అందుకుంటున్న శాస్త్రవేత్త రాజశేఖర్

**రంపచోడవరం:** పందిరిమామిడి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పుట్టపల్లి రాజశేఖర్, కె.వీరాంజనేయులకు ఉత్తమ పురస్కారాలు లభించాయి. వీటిని పశ్చిమ గోదావరి జిల్లా వెంకటరామన్నగూడెం డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో ట్రైబల్ హార్టికల్చర్ పేరిట నిర్వహించిన జాతీయ సదస్సులో అందజేసినట్టు కోఆర్డినేటర్ డాక్టర్ లలితా కామేశ్వరి తెలిపారు.

## కాఫీ గింజలను దళారులకు విక్రయించొద్దు

- గిట్టుబాటు ధరకే అమ్ముకోవాలి
- కేంద్ర కాఫీ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ ఘోష్



మాట్లాడుతున్న కాఫీ బోర్డు డీడీ ఘోష్

**సాక్షి, పాడేరు:** ఏజెన్సీలోని కాఫీ రైతులంతా గిట్టుబాటు ధరకే అమ్ముకోవాలని కేంద్ర కాఫీ బోర్డు డీడీ ఘోష్ సూచించారు. ఐటీడీఏ కాఫీ బోర్డు ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో లైజన్ వర్కర్లు, ఉద్యానవన సహాయకులు, పాడేరు మండల కాఫీ రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్చ్‌మెంట్ కాఫీ ధర బెంగళూరు మార్కెట్‌లో రూ.314 ఉందని, అరబిక రకం రూ.180 నుంచి రూ.184 ధర పలుకుతుందన్నారు. కాఫీ రైతులంతా దళారులకు కాఫీ గింజలు విక్రయిస్తే గిట్టుబాటు ధర రాదని, నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. నాణ్యమైన కాఫీ గింజల ఉత్పత్తుల లక్ష్యంగా రైతులు పని చేయాలన్నారు. అధిక దిగుబడులతో పాటు నాణ్యమైన కాఫీ గింజల ఉత్పత్తుల ద్వారా గిట్టుబాటు ధరలు కూడా ఏర్పడతాయన్నారు. జిల్లా వ్యవసాయశాఖాధికారి ఎస్.బి.ఎస్. నందు మాట్లాడుతూ దళారులు, మైక్రో ఫైనాన్స్‌ల వద్ద రుణాలు తీసుకోవద్దన్నారు. బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల నుంచి మాత్రమే వ్యవసాయ రుణాలు పొందాలని సూచించారు. బాగా ఎండిన పార్చుమెంట్ కాఫీ గింజలను విక్రయిస్తే మంచి ధర పొందవచ్చునన్నారు. జిల్లా ఉద్యానవనాధికారి రమేష్‌కుమార్, కాఫీ ఏడీ అశోక్, కాఫీ ఏఈవో అప్పలనాయుడు పాల్గొన్నారు.

**వెయ్యి టన్నుల కాఫీ కొనుగోలు లక్ష్యం**

**చింతపల్లి:** ఈ ఏడాది జిల్లాలో వెయ్యి టన్నుల కాఫీ గింజల కొనుగోలు లక్ష్యమని ఏపీ జీసీసీ ఎండీ సురేష్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో పర్యటించారు. జీసీసీ గోదాం, ప్రభుత్వ పాఠశాలలు, ఏకో కాఫీ పల్పింగ్ యూనిట్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది 630 మంది రైతులకు రూ. 63 లక్షలు కాఫీ రుణాలు మంజూరు చేశామన్నారు. కిలో పార్చ్‌మెంట్ కొనుగోలు ధర రూ. 270, చెర్రీ రూ.130గా నిర్ణయించామన్నారు. దళారులను ఆశ్రయించి మోసపోకుండా జీసీసీకి విక్రయించాలని సూచించారు. కాఫీ కొనుగోలు లక్ష్యాలను చేరుకునేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. మండల కేంద్రంలో మూతబడిన జీసీసీ సూపర్ మార్కెట్‌ను తెరిపించి, పెట్రోలు బంక్ వద్ద మరో మార్కెట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. పరిశోధన కేంద్రం వద్ద ప్రదర్శన క్షేత్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యాలయంలో రికార్డులు, గ్యాస్ గోదామును తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేస్తున్న సరుకుల నాణ్యతను ఆయన పరిశీలించారు. డీఎం సింహాచలం, గోదాం ఇన్‌చార్జ్ ఎల్. రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



గోదాంను తనిఖీ చేస్తున్న ఎండీ సురేష్‌కుమార్

## రేపు మారేడుమిల్లిలో జాబ్‌మేళా

**సాక్షి,పాడేరు:** రంపచోడవరం డివిజన్ పరిధిలోని మారేడుమిల్లి యూత్ శిక్షణ కేంద్రంలో ఈనెల 21న నిర్వహించే మెగా జాబ్‌మేళాను గిరిజన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులాపల్లి ధనలక్ష్మి కోరారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆమె తన స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరుణ్ మోటార్స్, అమర్ రాజా బ్యాటరీస్, ముత్తూట్ ఫైనాన్స్ తదితర 16 సంస్థల్లో ఉద్యోగాల భర్తీకిగాను ఆయా సంస్థల ప్రతినిధులంతా జాబ్‌మేళాకు హాజరవుతున్నారన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ కోఆర్డినేటర్ ఆనందబాబు, ప్లేస్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి

# భూసేకరణలో సమస్యల పరిష్కారానికి కృషి

**సబ్ కలెక్టర్ శుభం బన్సల్**


దూసరపాములో జాతీయ రహదారి వివరాలు తెలుసుకొంటున్న సబ్ కలెక్టర్ శుభం బన్సల్

**రాజవొమ్మంగి:** ఐ.పోలవరం నుంచి రాజవొమ్మంగి మీదుగా కొయ్యూరు వరకు రూపుదిద్దుకోనున్న ఎన్‌హెచ్ 516ఈ (74 కిలోమీటర్లు) ప్రాంతాలను, గ్రామాలను రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ బుధవారం పరిశీలించారు. మండలంలో చెరకుంపాలెం వద్ద జాతీయ రహదారి నిర్మాణంలో కోల్పోతున్న సచివాలయ భవనం, జడ్డంగి, రాజవొమ్మంగి, దూసరపాములోని గృహాలు ఇతర భవనాలు, శరభవరం గ్రామంలో చర్చిను ఆయన పరిశీలించారు. బాధితులతో ఆయన మాట్లాడారు. భూములు, కట్టడాలు, చెట్లు ప్రతి అంశాన్ని లెక్క కట్టి నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. భూసేకరణలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఇందుకు సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించారు. తహసీల్దార్ సుబ్రహ్మణ్యాచారి, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, సర్వేయర్లు, వీఆర్వోలకు సూచనలిచ్చారు. హైవే నిర్మాణంలో హద్దులు తెలిసేలా జెండాలు ఏర్పాటుచేయాలని సిబ్బందిని ఆదేశించారు. జగనన్న భూహక్కు–భూరక్ష సర్వేను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం భూసేకరణ జరుగుతోందని, పరిహార ప్రక్రియ పూర్తయిన తరువాత రహదారి పనులు ప్రారంభమవుతాయన్నారు. ఎన్‌హెచ్ 516ఈ అసిస్టెంట్ ఇంజినీర్ చక్రవర్తి పాల్గొన్నారు.

**సమస్యలుంటే తెలియజేయండి**

**గంగవరం:** జాతీయ రహదారి 516ఈ కోసం భూసేకరణలో భాగంగా మండలంలోని కుసుమరాయి, గంగవరం, పంద్రపాట్టిపాలెం, అడ్డపలి, చినఅడ్డపల్లి , ఏటిపల్లి, జడేరు గ్రామాల్లో రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ బుధవారం పర్యటించారు. హైవే నిర్మాణం కోసం సేకరించిన భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసేకరణలో లోపాలు, సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో నష్టపోతున్న భూములు, గృహాలను ఆయన పరిశీలించారు. పలువురు రైతులు వారి సమస్యలను సబ్ కల్టెర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూసేకరణ, రహదారి విస్తరణ తదితర అంశాలపై రెవెన్యూ, నేషనల్ హైవే అధికారులతో చర్చించారు. భూ సేకరణ వివరాలను తహసీల్దార్ శ్రీమన్నారాయణ సబ్ కలెక్టర్‌కు వివరించారు. డిప్యూటీ సర్వే ఇన్‌స్పెక్టర్ దేవేంద్ర, వీఆర్వోలు రామలక్ష్మి, వెంకన్నదొర, వెంకటేశ్వర్లు, సర్వేయర్లు లీలాకృష్ణ, గిరిబాబు, భాస్కర్ తదితరులున్నారు.

**రూ. 568.12 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం**

**రాజవొమ్మంగి:** ఐ. పోలవరం నుంచి గంగవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మీదుగా కొయ్యూరు వరకు రూ.568.12 కోట్ల అంచనా వ్యయంతో జాతీయ రహదారి నిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్టు అసిస్టెంట్ ఇంజినీర్ చక్రవర్తి చెప్పారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూ సమస్యలు లేనిచోట పనులు ప్రారంభమైనట్టు చెప్పారు. జాతీయ రహదారి నిర్మాణ పనులకు 76.7 కిలోమీటర్ల మేర అటవీ భూమి అవసరమున్నట్టు గుర్తించామని తెలిపారు. జడ్డంగిలో పెట్రోల్ బంకు ఏర్పాటుకు ఎన్‌వోసీ కోసం హైదరాబాద్‌లోని ఆర్ అండ్‌బీ చీఫ్ ఇంజినీర్‌కు దరఖాస్తు చేసుకోవాలని ఒక ప్రశ్నకు బదులిచ్చారు. రహదారి పనులకు ఎస్ఆర్‌సీ ప్రాజెక్టు అనే సంస్థ టెండర్ దాఖలు చేసిందన్నారు.

# అనుచిత వ్యాఖ్యలు తగదు

- ప్రజలు బుద్ధి చెప్పినా తీరుమార్చుకోని పవన్ కల్యాణ్
- 20024లో వైఎస్సార్‌సీపీదే విజయం
- పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి


విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

**కొయ్యూరు:** రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులపై జనసేన నాయకుడు పవన్ కల్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని పాడేరు ఎమ్మెల్యే కె భాగ్యలక్ష్మి సూచించారు. బుధవారం ఆమె డొనూరు పంచాయతీ గుమ్మనివానిపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించేందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉన్నాయన్నారు. ప్రజాప్రతినిధులను ఏకవచనంతో సంబోధించడం సరికాదన్నారు. 2019 ఎన్నికల్లో ఆయనకు ఓటర్లు బుద్ధిచెప్పినా ఆయనలో మార్పు లేకపోవడం బాధాకరమన్నారు. చెప్పు చూపించి ప్రజాప్రతినిధులను కించపరచడం క్షమించరానిదన్నారు. కాపు మంత్రులు, ఆ కులస్తులను కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు. రానున్న ఎన్నికల్లో 175 సీట్లు వైఎస్సార్‌సీపీ గెలుచుకుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పాలిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంను చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆమె తెలిపారు.

# సకాలంలో రోగులకు వైద్యసేవలు

**కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం**


కలెక్టర్ సుమిత్ కుమార్‌కు సమస్యలు వివరిస్తున్న ప్రజాప్రతినిధులు

**మారేడుమిల్లి:** ఏజెన్సీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందిచాలని వైద్య సిబ్బందికి కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. బుధవారం అయన మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. తొలుత బోదులూరు పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు.ఆస్పత్రికి అంబులెన్స్ సదుపాయం లేదని కలెక్టర్‌కు వైద్యాధికారి విన్నవించగా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. గతంలో తొలగించిన ఆశా వర్కర్లను తిరిగి తీసుకునే విధంగా ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. నెలలు నిండిన గర్భిణులను ప్రసవానికి 15 రోజులు ముందే ఆస్పత్రిలో చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం చావిడికోట సచివాలయాన్ని సందర్శించారు. సేవలపై ఆరా తీశారు. గుడిసె గ్రామాన్ని సందర్శించిన ఆయన అక్కడి గిరిజనుల సమస్యలు తెలుసుకున్నారు. పుల్లంగి గ్రామంలో ప్రజలతో మాట్లాడారు. ఫైబర్ నెట్ సరిగ్గా పనిచేయడం లేదని, తాగునీరు, రోడ్డు సదుపాయం కల్పించాలని వారు కోరగా అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో వీర కిషోర్ పాల్గొన్నారు.

**రహదారి కోసం వినతి**

చట్లవాడ గ్రామ నుంచి పొట్లవాడ జంక్షన్ వరకు రహదారి నిర్మించాలని స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు బుధవారం బోదులూరు గ్రామానికి వచ్చిన కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కోరారు. ఈ సందర్భంగా రహదారి సమస్యపై వినతిపత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్ రహదారిని పరిశీలించి త్వరలోనే రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. సర్పంచ్ ప్రేమ్‌లత, ఎంపీటీసీ మాజీ సభ్యుడు అనిల్ ప్రసాద్, నాయకులు డేవిడ్ రాజు, సుందర్ పాల్ తదితరులున్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్**


శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న సబ్ కలెక్టర్ అభిషేక్

**అరకులోయ రూరల్:** రక్తదానం చేసేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్ కోరారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో బుధవారం విద్యాశాఖ, రెవెన్యూ, మండలపరిషత్ సిబ్బంది రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. సుమారు 60 మంది రక్తదానం చేశారు. ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. దీనిపై ప్రచారం చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయన్నారు. రక్తదానం చేసిన తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో వెంకటేష్, వివిధ శాఖల అధికారులను ఆయన అభినందించారు. సీఐ జీడిబాబు, ఆస్పత్రి వైద్యుడు హరి, ఏటీడబ్ల్యూవో మల్లికార్జునరావు, ఎంఈవో భారతీ రత్న, రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి ఈశ్వర్ పాల్గొన్నారు.

# 'చదువే నీ ఆయుధం..చేరుకో గమ్యం' ప్రీ రిలీజ్

**అరకులోయ రూరల్:** చదువే నీ ఆయుధం.. చేరుకో గమ్యం సినిమా ట్రైలర్, ఆడియోను ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ విడుదల చేశారు. శ్రీ దత్తాత్రేయ ఎంటర్ ప్రైజెస్ బ్యానర్‌పై ఈ సినిమాను నిర్మించారు. ఏపీ టూరిజం హరిత గోష్టి అతిథి గృహంలోని వేదికపై బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమం ఎమ్మెల్యే చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సినిమా ప్రజలకు ఎంతో ఉపయోగపడే చిత్రమనన్నారు. ప్రధానంగా అమ్మ ఒడి పథకం, విద్యా ప్రమాణాల మెరుగుకు దోహదపడేవిధంగా సందేశాత్మకంగా ఈ చిత్రం ఉంటుందన్నారు. దర్శకుడు లూటుకుర్తి త్రినాథరావు మాట్లాడుతూ ఈ సినిమాలో ఎమ్మెల్యే పాల్గుణ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడిగా నటించారన్నారు. పాడేరు ఏజెన్సీతో పాటు విశాఖపట్నం పరిసరాల్లో సుమారు 85 రోజులపాటు చిత్రీకరించినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హృదయ స్పందనే ఈ చిత్రమని పేర్కొన్నారు. ఈ చిత్రానికి నిర్మాతగా సొన్నతి రామనర్సింహులు వ్యవహరిస్తున్నారు. చిత్ర యూనిట్ నటీనటులు శ్రీధర్ పట్నాయక్ తిరుమాల, విజయ్, బోలెశావలి, రవి, బద్రివెంకటకృష్ణ, ప్రసాద్ పాల్గొన్నారు.

# మిరియాల గ్రేడింగ్‌పై అవగాహన


అవగాహన కల్పిస్తున్న స్నైల్ సంస్థ ప్రతినిధులు

**పాడేరు రూరల్:** మిరియాల సాగులో మెలకువలు పాటిస్తే అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని స్నైల్ సంస్థ డైరెక్టర్ మురళి అన్నారు. మండలంలోని కిండంగి పంచాయతీ సేరుబయలు గ్రామం జొడ్ల రిసోర్స్ సెంటర్‌లో స్నైల్ సంస్థ ఆధ్వర్యంలో మిరియాల సాగు, విలువ పెంపుపై బుధవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మిరియాల దిగుబడితో పాటు తెల్ల మిరియాల ప్రాసెసింగ్‌ను వివరించారు. జాతీయ స్థాయి రీసోర్స్ పర్సన్ ఎస్.ఎల్.బి.పంతులు గ్రేడింగ్ పద్ధతులు, జాతీయ స్థాయి మార్కెటింగ్‌పై రైతులకు అవగాహన కల్పించారు. పాడేరు, జి. మాడుగుల మండలాల నుంచి సుమారు 30 మంది మిరియాల రైతులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు


ప్రసన్నకుమార్ (ఫైల్)

**అనకాపల్లిటౌన్:** వ్యక్తి అదృశ్యమైనట్టు ఫిర్యాదు అందిందని ఎస్ఐ వెంకన్న బుధవారం తెలిపారు. ఎస్ఐ అందించిన వివరాలిలా ఉన్నాయి. మండలంలో అగనంపూడికి చెందిన కొప్పాల ప్రసన్నకుమార్ మంగళవారం ఇంటి నుంచి బయటకెళ్లి తిరిగిరాకపోవడంతో భార్య వెంకటలక్ష్మి ఫిర్యాదు చేసిందని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ చెప్పారు.

# పర్యాటక ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగుకు చర్యలు


సమావేశంలో మాట్లాడుతున్న కొండలరావు

**చింతపల్లి:** పర్యాటక ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నటు జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు అన్నారు. లంబసింగి పంచాయతీ కార్యాలయంలో తాజంగి, పెదబరబ సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఎంపీటీసీ సభ్యులు, మహిళా పోలీసులతో బుధవారం సమావేశం నిర్వహించారు. శీతాకాలంలో లంబసింగి ప్రాంతంలో వేల సంఖ్యలో పర్యాటకులు వస్తున్నందున పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పర్యాటకులు ప్లాస్టిక్ వస్తువులు తీసుకురాకుండా నియంత్రించాలని, 20 మంది ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేయాలన్నారు. పర్యాటలకు సౌకర్యార్థం బయోటాయిలెట్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. పర్యాటకుల కోసం ఏర్పాటు చేసిన రిసార్ట్స్, గుడారాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అధిక ధరలు వసూలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలు మాత్రమే వసూలు చేయాలని ఆయన సూచించారు. ఈవోపీఆర్డీ శ్రీనివాస్, సర్పంచ్ గోపాల్, లంబసింగి కార్యదర్శి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# దోడోదం జలపాతం అభివృద్ధికి సహకరించాలి


దోడోదం జలపాతాన్ని సందర్శించిన టోకూరు సర్పంచ్, నాయకులు

**అనంతగిరి:** టోకూరు పంచాయతీ చిట్టంపాడు గ్రామ సమీపంలోగల దోడోదం జలపాతం అభివృద్ధికి, గ్రామస్తులు సహకారం అందించాలని, టోకూరు సర్పంచ్ కిల్లో మోస్య అన్నారు. టోకూరు పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, వైస్ సర్పంచ్ నర్సన్న, తదితరులతో కలిసి జలపాతాన్ని బుధవారం సందర్శించారు. అనంతరం స్థానికులతో సమావేశం ఏర్పాటు చేశారు. సర్పంచ్ మోస్య మాట్లాడుతూ పర్యాటకంగా ప్రాంతంగా అభివృద్ధి చేసుకుని, స్థానిక గిరిజనులకు ఉపాధి పొందాలన్నారు. పీసా అధ్యక్షుడు కళరాజు, కార్యదర్శి రామస్వామి, గ్రామస్తులతో కలిసి తీర్మానించారు. మాజీ సర్పంచ్ దొన్ను, వార్డు మెంబర్లు చంద్రన్న, పద్మ, అప్పన్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. దోడోదం జలపాతంపై గత నెల 19న 'సాక్షి' కథనంప్రచురితమైంది. దీనిపై ఎంపీడీవో శ్రీహర్షిత్, టోకూరు సర్పంచ్ మోస్య, తదితరులు జలపాతం అభివృద్ధిపై చర్చించారు.

# భూ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్**


కాలనీలో పర్యటిస్తున్న సబ్ కలెక్టర్ అభిషేక్, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

**అరకులోయ రూరల్:** భూ వివాద సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటునట్టు పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్ అన్నారు. మండల కేంద్రంలోని యండపల్లివలసలో భూ వివాదంపై గతంలో స్థానికులు, ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెండో సారి విచారణకు వచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్యే పాల్గుణతో కలిసి సబ్ కలెక్టర్ అభిషేక్ బుధవారం కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ 1984లో స్థానిక నిరుపేద గిరిజనుల కోసం 32 మంది లబ్ధిదారులకు సర్వే నంబర్ 29, 30లో సుమారు 3 ఎకరాల భూమి కేటాయించినట్టు తెలిసిందన్నారు. అయితే ఇందులో కెనరా బ్యాంక్ కోసం కొంత స్థలం కేటాయించినప్పటికి, సుమారు 2.50 ఎకరాలను గిరిజనేతరులు కబ్జా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినట్టు గుర్తించామన్నారు. ఈ విషయపై గతంలో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకుంటమన్నారు, తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీపీ ఉషారాని, వైస్ ఎంపీపీ రామన్న, సర్పంచ్ సుస్మిత, ఎంపీటీసీ సభ్యులు కుమారి, సుభద్ర, రమేష్ తదితరులున్నారు.

# శ్రీనివాసుని కల్యాణోత్సవ ఏర్పాట్ల పరిశీలన


సూచనలిస్తున్న డీసీ విజయలక్ష్మి

**రాజవొమ్మంగి:** లాగరాయిలో ఈనెల 22న జరగనున్న శ్రీనివాసుని కల్యాణం ఏర్పాట్లను టీటీడీ డిప్యూటీ కలెక్టర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విజయలక్ష్మి బుధవారం పరిశీలించారు. కల్యాణ వేదిక ఏర్పాటు చేసే స్థానిక జిల్లాపరిషత్ పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి నిర్వాహకులు, స్థానికులతో ఆమె చర్చించారు. సర్పంచ్ మిరియాల గణలక్ష్మి, గంగాలమ్మ ఆలయకమిటీ సభ్యులు, సమరత సేవా ఫౌండేషన్ సభ్యులతో సమావేశమయ్యారు. ఎస్ఎస్ఎఫ్ డివిజన్ కో కన్వీనర్ నమ్మి అప్పారావు, టీటీడీ కళ్యాణమండపం రాజమహేంద్రవరం ఇన్‌చార్జ్ యోగి, చోడి సత్యనారాయణ పాల్గొన్నారు.

# భూములకు మ్యుటేషన్ తప్పనిసరి

**జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాసులు**


రీసర్వే వివరాలు పరిశీలిస్తున్న జేసీ శ్రీనివాసులు

**గంగవరం:** వారసులు తమ భూములను మ్యుటేషన్ ద్వారా హక్కులు పొందాలని, గ్రామాల్లో నిర్వహిస్తున్న రీ సర్వే సిబ్బందికి రైతులు తగిన సహకారం అందించాలని అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసులు రైతులను సూచించారు. మండలంలోని చినగార్లపాడు, కొత్తాడ గ్రామాల్లో ఆయన బుధవారం పర్యటించి, రీసర్వేను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులు తమ వారసులకు పంచిన భూములు మ్యుటేషన్ ద్వారా వేరుచేసుకొని గట్లు వేసుకోవాలన్నారు. రీ సర్వే భూములకు హక్కులు పొందాలన్నారు. భూముల రీ సర్వే ప్రక్రియను వేగవంతంగా సమర్థవంతంగా చేపట్టాలని రెవెన్యూ సర్వే సిబ్బందిని సూచించారు. రీ సర్వే వివరాలను తహసీల్దార్ శ్రీ మన్నారాయణ జేసీకి వివరించారు. అనంతరం కొత్తాడలోని ఆర్‌బీకే సందర్శించారు. వ్యవసాయశాఖ, ఉద్యానవన శాఖ, పట్టు పరిశ్రమ , పశు సంవర్ధక శాఖల సహాయకులు, వీఆర్వోలు, సిబ్బంది గిరిజన రైతులకు సూచనలు, సలహాలు అందించాలని సూచించారు. రైతులకు మెరుగైన సేవలను అందించాలన్నారు. కొత్తాడ లో ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాట్లును ఆయన పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీమన్నారాయణ, ఏవో విశ్వనాథ్, సివిల్ సప్‌లైస్ డీఎం, ఎఎస్ఓ, విఆర్వో రాజామణి, మొల్లేరు సొసైటీ సీఈవో జయరాజు ఉన్నారు.

# జాతీయ క్రీడలకు డీఏవీ స్కూల్ విద్యార్థి


శంకర్

**మోతుగూడెం:** చింతూరు మండలం మోతుగూడెం డీఏవీ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థి కె.శంకర్ జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. హైదరాబాద్‌లో బిడీఎల్ పాఠశాలలో జరగనున్న జోనల్ స్థాయి జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొంటున్నట్టు హెచ్‌ఎం నాయుడు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు పొల్లూరు గ్రామానికి చెందిన కారం బాబూరావు కుమారుడు కారం శంకర్ ఎంపికపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# క్రీడలతో ఉన్నత శిఖరాలకు..

- ముగిసిన జూనియర్ ఆర్చరీ చాంపియన్ షిప్ పోటీలు
- పోటీల్లో తలపడిన 190 మంది క్రీడాకారులు
- జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన వారికి మెడల్స్ బహూకరణ
- క్రీడలతో ఉద్యోగ అవకాశాలు: ఏఎస్పీ దిలీప్‌కిరణ్


ఆర్చరీ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

**పార్వతీపురంటౌన్:** క్రీడలతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని పార్వతీపురం మన్యం జిల్లా అదనపు ఎస్పీ ఓ.దిలీప్‌కిరణ్ అన్నారు. పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మూడు రోజులుగా నిర్వహించిన 42వ జాతీయ జూనియర్ ఆర్చరీ చాంపియన్‌షిప్ రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలు బుధవారంతో ముగిశాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఎస్పీ మాట్లాడుతూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగే వారికి విజయం సొంతమవుతుందన్నారు. విజేతలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ఆర్చరీ సెక్రటరీ చెరుకూరి సత్యంనారాయణ మాట్లాడుతూ 1972లో ఆర్చరీ అకాడమీ, 1997లో రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ ఏర్పాటయిందన్నారు. దీని కృషితో నేడు రాష్ట్ర క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణిస్తున్నారన్నారు. జిల్లా క్రీడల చీఫ్ కోచ్ ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇండియన్ రౌండ్, రికర్వ్ , కాంపౌండ్ పోటీల్లో వరుస నాలుగు స్థానాల్లో నిలిచిన బాలబాలికలు నవంబర్ 3 నుంచి 12 వరకు గోవాలో ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించే జాతీయ పోటీల్లో తలపడతారన్నారు. అనంతరం విజేతలకు మెడల్స్, జ్ఞాపికలు అందజేశారు.

**ఇండియన్ రౌండ్‌లో విజేతలు**

**(వరుసగా నాలుగు స్థానాలు సాధించిన వారు)**

**బాలుర విభాగం:** కె.తరునేష్ జాత్యా(నెల్లూరు), ఐ.కృష్ణసాయి కిరణ్‌కుమార్(విశాఖపట్నం), జి.భాస్కర్(వైఎస్సార్‌కడప), బి.దేవరాజ్(విశాఖపట్నం).

**బాలికల విభాగం:** పి.సాయిగీతిక(కర్నూలు), ఎం.అంజన(చిత్తూరు), డి.భాషిత(నెల్లూరు), ఎ.తీర్థప్రియ(ప్రకాశం).

**ఇండియన్ రౌండ్ 40 మీటర్ల పోటీలో విజేతలు**

**బాలుర విభాగం:** కె.తరునేష్ జాత్యా(నెల్లూరు), ఐ.క్రిష్ణసాయి కిరణ్‌కుమార్(విశాఖపట్నం), డి.మనోజ్‌కుమార్(నెల్లూరు), బి.దేవరాజ్(విశాఖపట్నం).

**బాలికల విభాగం:** పి.సాయిగీతిక (కర్నూలు), ఇ.శివదుర్గ(వైఎస్సార్ కడప), ఎం.అంజన (చిత్తూరు), డి.భాషిత(నెల్లూరు).


పతకాలు సాధించిన క్రీడాకారులు

**ఇండియన్ రౌండ్ 30 మీటర్ల పోటీలో..**

**బాలుర విభాగం:** కె.తరునేష్ జాత్యా( నెల్లూరు), ఐ.కృష్ణసాయి కిరణ్ కుమార్ (విశాఖపట్నం), జి.భాస్కర్(వైఎస్సార్ కడప), ఎస్.దీప్య(విశాఖపట్నం).

**బాలికల విభాగం:** పి.సాయిగీతిక (కర్నూలు), ఎ.తీర్థప్రియ(ప్రకాశం), టి.జాన్సీ (విశాఖపట్నం), ఎ.అంజన (చిత్తూరు).

**రికర్వ్ రౌండ్‌లో విజేతలు**

**బాలుర విభాగం:** వి.సాయిమోహన్ అక్షయనాయుడు(తూర్పు గోదావరి), ఆర్. సాయిమౌర్య(నెల్లూరు), డి.మైత్రేయ, వి.శివ ఆదిత్య (కృష్ణా).

**బాలికల విభాగం:** కె.చంద్రహాసిని, సీహెచ్ దాలిశివాని, టి.భువనరాజేశ్వరి (కృష్ణా జిల్లా), కె.బాలదుర్గ(తూర్పుగోదావరి)

**కాంపౌండ్ విభాగంలో విజేతలు**

**బాలుర విభాగం:** కె.వెంకటాద్రి, మనోజ్ కుమార్(కృష్ణా), టి.గణేష్‌మణిరత్నం(విశాఖపట్నం), కె.బుద్ధేశ్వరరావు (తూర్పుగోదావరి).

**బాలికల విభాగం:** షణ్ముఖినాగసాయి(కృష్ణా), కె.శరణ్య, ఎం.సూర్యహంసిని, ఆర్.రూపచంద్రహాసిని(పశ్చిమగోదావరి).

MK one

ULTRA LUXURY HOMES OF VIZAG AT YENDADA

# SKY IS NEVER THE LIMIT HERE

**Come home to the skies, this is where the royalty treats itself.**

At MK One, sky is never the limit. For the first of its kind, top 2 floors covering a terrace area of 40,000 Sft are designed as sky lounges to accommodate 20+ unique sky amenities. You can spend your mornings and evenings here with your soulmate to the music of the sea.

one

CLAIM YOUR SKY





TERRACE AMENITIES (40,000 SFT)

- Sky Party
- Private Youth Party Space
- Silent Disco
- Sky Dinner
- Sky Bar
- Smokers' Room
- Party Back-End Logistics Room
- Sunrise / Sunset Deck
- Star Gazing Deck
- Golf Simulator
- Karaoke Room
- Aerobics / Zumba Room
- Music / Dance Learning Center
- Gaming Arcade
- Boxing Ring
- Digital Workout
- Coworking Space
- Adult Cards Room
- Business Center
- Sky Walk (1 for Each Block)
- Sky Camping
- Sky Movie Theatre
- Sky Library with Coffee Bar
















Perhaps the One and Only in India with 151+ AMENITIES

8 acres | 25 floors | 4 blocks | 800 units

ANDHRA PRADESH REAL ESTATE REGULATORY AUTHORITY AP RERA P03290012127

Member CREDAI

/Mkbuildersvizag
/mkbuildersanddevelopers
/Mk Builders & Developers

+91 88822 44448
sales@mkone.in
www.mkone.in

MK Builders & Developers

www.hitha.com

## క్లుప్తంగా

### పటిష్టంగా 'మధ్యాహ్న భోజనం' అమలు



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు బేబిరత్నం

గంగవరం : ఏటిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను గంగవరం జెడ్పీటీసీ సభ్యురాలు బేబిరత్నం బుధవారం సందర్శించారు. రికార్డులు తనిఖీ చేశారు. పాఠశాలలో మరుగుదొడ్లను పరిశీలించారు. జగనన్న గోరుముద్ద పథకాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఉపాధ్యాయులను సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.

### ఆదివాసీలు అన్ని రంగాల్లో రాణించాలి

**మారేడుమిల్లి:** ఆదివాసీ గిరిజనులు అన్ని రంగాల్లో రాణించాలని గిరిజన సేవక్ సంఘ్ జాతీయ ఆదివాసీ సంరక్షణ సమితి జాతీయ కన్వీనర్ కారం సీతారామన్న దొర (డిల్లీబాబు) అన్నారు. మండలంలోని వేజువాడ గ్రామంలో ఆదివాసీ కొండరెడ్లతో ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీలు సంస్కృతి, సంప్రదాయాలు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆదివాసీ యువత, మహిళలు సామాజిక, రాజకీయ, విద్య, వైద్య అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే తమ లక్ష్యమన్నారు. గిరిజనుల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ఏజెన్సీలో మౌలిక సదుపాయాల కల్పన, గిరిజనులు ఎదుర్కొటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

### ప్రవేశాలకు దరఖాస్తులు

**డుంబ్రిగుడ:** మండలంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠంలో పది, ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని హెచ్‌ఎం అర్జున్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కోసం పాఠశాలలో సంప్రదించాలని పేర్కొన్నారు.

### ఆర్థిక అంశాలపై అవగాహన



మాట్లాడుతున్న పాడేరు ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ శ్రీధరరావు

**జి.మాడుగుల:** ఏఎస్సార్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అంశాలపై స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో బుధవారం అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న పాడేరు ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ ఎస్.శ్రీధరరావు మాట్లాడుతూ ఉద్యోగుల నెలవారీ బ్యాంక్ అకౌంట్ల నిర్వహణ, వ్యక్తిగత రుణాలు, ఇన్సూరెన్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఎస్‌బీఐ అందించే వివిధ సౌకర్యాలను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు శేషాద్రి, హెచ్‌ఎం బాలరాజు, వైఎస్సాటీఎఫ్ కార్యదర్శి మత్స్యరాజు, మండల గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సత్యనారాయణరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### తెగుళ్లపై అప్రమత్తం

**చింతపల్లి:** వరి పంటలో అధికంగా సోకుతున్న అగ్గితెగుళ్ల పట్ల గిరిజనులు అప్రమత్తంగా ఉండాలని ఏవో కన్నబాబు కోరారు. మండలంలోని అన్నవరం సచివాలయం పరిధిలోని పలు గ్రామాల్లో వరి పంట పొలాలను ఆయన బుధవారం పరిశీలించారు. వరి పంటకు అధికంగా అగ్గి తెగులు సోకినట్టు గుర్తించామన్నారు. అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజోల్ 0.6 గ్రామ్ ఒక లీటరు నీటికి కలుపుకుని, ఎకరాకు 200 లీటర్లు పిచికారీ చేయాలని ఆయన సూచించారు. వాతావరణం తెగుళ్లకు అనుకూలంగా ఉందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు నాగ శంకర్, ఆర్బీకే వలంటీరు శివ పాల్గొన్నారు.

**మారేడుమిల్లి:** తాడేపల్లి పంచాయతీ పరిధిలో దొరమామిడి గ్రామంలో ఏవో కె.వెంకటేశ్వర్లు డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వరి పొలాల్లో అగ్గి తెగులు, ఆకుముడత ఎక్కువగా ఉన్నట్టు గుర్తించామని, రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తెగుళ్ల నివారణకు సూచనలిచ్చారు. తాడేపల్లి, డీవీ కోటలో పంట నమోదు, ఈకేవైసీపై అవగాహన కల్పించారు.



# సమస్యలు తెలుసుకుంటూ.. భరోసా ఇస్తూ..

- పాడేరు, అరకు, రంపచోడవరం నియోజకవర్గాల్లో 'గడప గడపకు'
- గ్రామాల్లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యేలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, చెట్టి పాల్గుణ, నాగులపల్లి ధనలక్ష్మి



గుమ్మనివానిపాలెంలో స్థానికులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



గత్తరగుడలో గ్రామస్తులతో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



కోట గ్రామంలో సంక్షేమ పథకాలబ్రోచర్‌ను స్థానికులు అందజేస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

**కొయ్యూరు:** ఏజెన్సీలో శివారు గ్రామాల్లో సైతం మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ ధ్యేయమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. డౌనూరు పంచాయతీ ధర్మవరం, గుమ్మనివానిపాలెం, బచింత గ్రామాల్లో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లోని 323 గడపలను సందర్శించారు.

**డీఆర్ డిపోల ఏర్పాటుకు చర్యలు: పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రోడ్డు, ఇతరత్రా సదుపాయాలున్న ప్రాంతాలను ఎంపిక చేస్తే అక్కడ డీఆర్ డిపోల ఏర్పాటుకు అవకాశముంటుందని, ఫలితంగా సమీప గ్రామస్తులకు కూడా ఇబ్బంది ఉండదన్నారు. అలాంటి గ్రామాలు వివరాలు అందించాలని జీసీసీ బీఎం విజయకుమార్‌ను కోరారు. జాబితాను అందజేస్తే కలెక్టర్, జీసీసీ ఎండీ దృష్టికి తీసుకెళ్తామన్నారు. డౌనూరు, మూలపేట పంచాయతీల్లో సచివాలయాలకు త్వరలో నిధులు మంజూరు కానున్నట్టు తెలిపారు. గుమ్మవానిపాలెంలో రోడ్లు, డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యేకు విన్నవించారు. సర్పంచ్‌ల ద్వారా గ్రామాల్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతామన్నారు.ధర్మవరంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆమె అడిగిన ప్రశ్నలకు పిల్లలు సమాధానాలు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు నూకరాజు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నాగమణి, సత్యనారాయణ, వైస్ ఎంపీపీలు వెంకటరమణ, నూకాలు, ఎంపీటీసీ సభ్యుడు అప్పారావు, మండల పార్టీ అధ్యక్షుడు బాబులు, సర్పంచ్‌లు భవానీ, వెంకటలక్ష్మి, సొమ్మన్నదొర, రమేష్, రాజకుమారి, కన్నయమ్మ, చందు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మునిలినాయుడు, నాయకులు రాజులమ్మ, పోతురాజు, సురేష్ పట్నాయక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు: అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ**

**అరకులోయ రూరల్:** పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తోందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. పద్మాపురం పంచాయతీ గత్తరగుడ, పద్మాపురం గ్రామాల్లో బుధవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో 221 గడపలను సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి యోగక్షేమాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలకు మించి సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారన్నారు. అర్హులందరూ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాలకు పథకాలు అమలుచేస్తోందన్నారు. గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు.పద్మాపురం నుంచి ప్రధనిపుట్టు మీదుగా గత్తరగుడ వరకు చేపట్టిన రోడ్డు పనులను నిలిపివేసినట్టు స్థానికులు ఎమ్మెల్యేకు తెలియజేశారు. దీనిపై ఆయన స్పందించి, సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి రహదారి పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. గ్రామంలో మినీ అంగన్‌వాడీ కేంద్రం మంజూరు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీపీ ఉషారాణి, వైస్ ఎంపీపీ రామన్న, తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో వెంకటేష్ , సర్పంచ్ సుస్మిత, ఎంపీటీసీ సభ్యురాలు కుమారి, నాయకులు సుంక్ర, అర్జున్, రఘునాథ్, అప్పాలు, యాసీన్, సాంబ, రంజిత్‌కుమార్, కిరణ్, పాల్‌కుమార్, శ్రీరాం, నౌబో తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా సంక్షేమమే ధ్యేయం: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి**

**వై.రామవరం:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండలంలోని కోట, కె.యర్రగొండ గ్రామ సచివాలయాల పరిధిలోని కె.యర్రగొండ, కోట, రేగడిపాలెం గ్రామాల్లో బుధవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లోని 300 గడపలను ఎమ్మెల్యే సందర్శించారు. ఆమె గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేశారని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా దేవరమడుగులు, కోట గ్రామాల్లో సీసీ రోడ్లు, తాగునీటి పథకం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు విశ్వమ్మ, జోగిరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బలక్ష్మి, సర్పంచ్‌లు, నాయకులు త్రిమూర్తులు, తమ్మిరెడ్డి, భారతిబాబు, బాబి, కనకరాజు, తిరుపతిరెడ్డి, నారాయణరావు, తహసీల్దార్ కె.సుధాకర్, ఎంపీడీవో అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ నీలవేణి, ఎంపీటీసీ సభ్యురాలు మితుల, సర్పంచ్ అప్పారావు



పాఠశాలలో బోరు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎస్టీ కమిషన్ సభ్యురాలు లిల్లీ, సురేష్



తాగునీటి పథకం పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీటీసీ సభ్యురాలు రజిని, సర్పంచ్ పద్మకుమారి

**అనంతగిరి:** చిలకలగెడ్డ, దాసరితోట గ్రామాల్లో నిర్మించనున్న రోడ్డు పనులకు ఎంపీపీ శెట్టి నీలవేణి, ఎంపీటీసీ సభ్యురాలు మితుల, సర్పంచ్ అప్పారావు బుధవారం శంకుస్థాపన చేశారు. ఎంపీపీ నీలవేణి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. కో–ఆప్షన్ సభ్యుడు మదీనా, ఎంపీటీసీ తౌటినాయుడు, వీఆర్వో శంకరరావు, కార్యదర్శి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**హుకుంపేట:** తడిగిరి పంచాయతీ ముళ్ళుమెట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తాగునీటి బోరు నిర్మాణ పనులకు ఎస్టీ కమిషన్ సభ్యురాలు జంపరంగి లిల్లీ, స్థానిక నాయకులతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నాడు–నేడు విద్యాలయాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేస్తోందన్నారు. అరకు పార్లమెంట్ విద్యార్థి విభాగ అధ్యక్షుడు సురేష్‌కుమార్, సర్పంచ్ రమేష్, సీపీఎం నాయకుడు రామారావు తదితరులు పాల్గొన్నారు.

**హుకుంపేట:** మెరకచింత పంచాతీయతీ గసరపల్లి గ్రామంలో జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా ఏర్పాటుచేయనున్న తాగునీటి పథకం పనులకు బాకురు ఎంపీటీసీ సభ్యురాలు నైని రజిని, సర్పంచ్ పద్మకుమారి బుధవారం భూమిపూజ చేశారు. పార్టీ జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శి సత్తిబాబు, నాయకులు బాలన్న, వెంకట్, బొంజుబాబు, నూకరాజు,దేముళ్లు తదితరులు పాల్గొన్నారు.

**కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు**

**అనంతగిరి:** కొత్తూరు కేజీబీవీ పాఠశాలను ఎంపీపీ శెట్టి నీలవేణి బుధవారం సందర్శించారు. పాఠశాలలో 54లక్షలతో జరుగుతున్న నాడు–నేడు పనులను పరిశీలించి, త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## నష్ట పరిహారం కోసం వినతి

**చింతూరు:** గత జూలైన నెలలో సంభవించిన వరదలకు ఇళ్లు కోల్పోయిన బాధితులకు రూ.10 వేల నష్టపరిహారం అందజేయాలని సీపీఎం నాయకులు కోరారు. ఈ మేరకు వారు స్థానిక ఐటీడీఏ ఎదుట బుధవారం ఆందోళన నిర్వహించి పీవో రామశేషుకు వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ నాలుగుసార్లు వచ్చిన వరదలు ప్రజలకు తీవ్ర నష్టం చేకూర్చాయన్నారు. ఇళ్లు కోల్పోయిన బాధితులకు పరిహారాన్ని ఇవ్వాలని, కాంటూర్లతో సంబంధం లేకుండా ముంపునకు గురయ్యే ప్రతి కుటుంబానికి పునరావాసం కల్పించి పరిహారం అందచేయాలని, మండలంలోని చిడుమూరులోని 14 కుటుంబాలను ఆర్‌అండ్‌ఆర్ జాబితాలో చేర్చాలని వారు కోరారు. నేతలు సురేష్, సీతారామయ్య, వెంకట్, శేషయ్య పాల్గొన్నారు.

**కూనవరం:** జూలై, ఆగస్టులలో సంభవించిన గోదావరి వరద బాధితులకు నష్టపరిహారం అందజేయాలని కోరుతూ సీపీఎం నాయకులు తహసీల్దార్ కె.అనసూయకు బుధవారం వినతిపత్రం అందజేశారు. నేతలు నాగేశ్వరరావు, సీతారామయ్య, తమ్మయ్య, నాగరాజు తదితరులున్నారు.

## వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా ఇన్‌చార్జిలు వీరే

**సాక్షి,పాడేరు:** వైఎస్సార్‌సీపీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సోషల్ మీడియా కన్వీనర్, కో కన్వీనర్లను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్వర్వులు విడుదల చేసింది. అరకులోయ నియోజకవర్గానికి కన్వీనర్‌గా పాంగి నర్సింగ్, కోకన్వీనర్లుగా పెటెలి పొలుకుమార్, లబుడుబారికి కిరణ్‌కుమార్, కుడా దాస్, నెల్లకి ప్రవీణ్ నియమితులయ్యారు. పాడేరు నియోజకవర్గానికి కన్వీనర్‌గా సందిపూడి మణి అభిస్వరూప్, కోకన్వీనర్లుగా గాడి అచ్చిరాజు, డి.ప్రసాద్, అల్లాడ నాగేశ్వరరావు, సాగిన లక్ష్మణ్, రంపచోడవరం నియోజకవర్గానికి కన్వీనర్‌గా చింతపల్లి దుర్గ రఘునాథ్, కోకన్వీనర్లుగా రౌతు వికాస్, రాపాక సుధీర్‌రాజు, షేక్ అనిఫ్, గోడపర్తి సత్యప్రసాద్ నియమితులయ్యారు.

## గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి కృషి

- రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి



వంగలమడుగులో కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి తదితరులు

**అడ్డతీగల:** గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండలంలోని రాయపల్లి పంచాయతీ పరిధిలో వెదుళ్లకొండ, వంగలమడుగు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ధనలక్ష్మి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామాల్లో సమస్యలను గుర్తించి, నిధులు మంజూరు చేయించి పరిష్కరిస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత నెలలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయా సమస్యలపై ప్రజలు వినతిపత్రాలు ఇచ్చారని గుర్తు చేశారు. ఈ మేరకు వంగలమడుగులో రూ.3.50 లక్షలతో కల్వర్టు నిర్మాణం, వెదుళ్లకొండలో రెండు చోట్ల రూ.3.60 లక్షల అంచనాతో రోడ్లు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, ఎంపీటీసీ సభ్యుడు సత్యనారాయణదొర, సర్పంచ్ విశ్వనాథం, నాయకులు సత్యనారాయణ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలల్లో స్వచ్ఛభారత్



కళాశాల పరిసరాలను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

**పాడేరు రూరల్/ కొయ్యూరు:** పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మినిస్టర్ యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్, ఏయూ ఎన్ఎస్ఎస్ సంయుక్తంగా నెహ్రూ యువకేంద్రం సౌజన్యంతో క్లీన్ ఇండియా క్యాంపెయిన్‌ను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వి.చిట్టబ్బాయి మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో చెత్త చెదారాలు తొలగించారు. వైస్ ప్రిన్సిపాల్ రసూల్, పీవోలు రమేష్, గౌరీశంకర్, అధ్యాపకులు పాల్గొన్నారు. కొయ్యూరులోని ఆశ్రమ పాఠశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులు పరిసరాలను శుభ్రం చేశారు. పీడీ నూకరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

**జి.మాడుగుల:** గడుతూరు పంచాయతీలో వనమామిడి, సీతబంద, నెయ్యలబంద, నిట్టమామిడి, జోడిమామిడి, బొడ్డుమామిడి గ్రామాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేపట్టినట్టు ఏఈ (ఆపరేషన్ విభాగం)ఎం.వి.రమణ తెలిపారు. ఆయా గ్రామాల్లో విద్యుత్ సమస్యపై బొడ్డుమామిడికి చెందిన గ్రామస్తులు ఫోన్ ద్వారా సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో లైన్‌మెన్ జోగిరాజు, సిబ్బంది ఆయా గ్రామాలకు వెళ్లి పరిశీలించి లైన్, ట్రాన్స్‌ఫార్మర్‌లో ఏర్పడిన సాంకేతిక సమస్యలను సరిచేసి, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్టు ఆయన తెలిపారు. రెండు నెలలు నుంచి విద్యుత్ సరఫరా లేనట్టు కొంతమంది గిరిజనులు ఆరోపించడంలో వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు.

## వారపు సంతలో కల్తీ వస్తువులు పట్టివేత



సంతలో స్వాధీనం చేసుకున్న కల్తీ వస్తువులను కాల్చివేస్తున్న వినియోగదారుల సంఘం ప్రతినిధులు

**ముంచంగిపుట్టు:** లక్ష్మీపురం పంచాయతీ కేంద్రంలో వారపు సంతలో బుధవారం మండల వినియోగదారుల సంఘం అధ్యక్షుడు ఎస్.ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో సభ్యులు తనిఖీలు నిర్వహించి, రూ.20వేలు విలువ చేసే కల్తీ, కాలం చెల్లిన వస్తువులు, పానీయాలు, ప్లాస్టిక్ కవర్లు, ఖైనీలు, గుట్కాలు పట్టుకున్నారు. సర్పంచ్ కె.త్రినాథ్, గ్రామ సచివాలయ సిబ్బంది, గిరిజనుల సమక్షంలో పట్టుకున్న వస్తువులను కాల్చివేశారు. వ్యాపారులకు మొదటి తప్పుగా హెచ్చరించారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ముంచంగిపుట్టు మండలం ఒడిశాకు దగ్గర ఉండడంతో అక్కడి వ్యాపారులు నాణ్యత లేని, కాలం చెల్లిన వస్తువులు తెచ్చి అమ్మకాలు చేస్తున్నారని, విషయం తెలియని అమాయక గిరిజనులు కొనుగోలు చేసి సేవించి, తినడం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. నాణ్యమైన సరుకులు, ఐఎస్ మార్కు ఉన్న వస్తువులు మాత్రమే విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. వినియోగదారుల సంఘం ఫుడ్ విజిలెన్స్ ప్రతినిధులు సూర్యజ్యోతి, మోహన్, నాగభూషణ్, నేతలు సాధురాం, గాసిరాం, నీలకంఠం, పూర్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరుగా నమోదు చేసుకోవాలి



ఓటు నమోదు పత్రాలను యువకులకు అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు మత్స్యలింగం

**హుకుంపేట:** అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటరుగా నమోదు చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు మత్స్యలింగం కోరారు. స్థానిక సచివాలయంలో డిగ్రీ చదివిన అభ్యర్థులు ఓటరు నమోదు పత్రాలను ఆయన అందజేశారు. సర్పంచ్ వెంకట్‌పూర్ణిమ, లక్ష్మయ్య, చిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సీఐ దేముడుబాబు

**అరకులోయ రూరల్:** ప్రమాదాలను నివారణకు ప్రత్యేక దృష్టి సారిస్తునట్టు సీఐ జి.దేముడుబాబు అన్నారు. అరకులోయలో వాహనచోదకులు, ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై ఆయన బుధవారం అవగాహన కల్పించారు. ప్రతి వాహనచోదకుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.

## సర్పంచ్ వెంకటరమణకు నివాళి

**పెదబయలు:** పెదకోడాపల్లి పంచాయతీ బంగారుపుట్టులో సర్పంచ్ సెగ్గె వెంకటరమణ సంస్మరణ సభ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబుతో పాటు అరకు, పాడేరు నియోజకవర్గాల పరిధిలోని వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో వచ్చి వెంకటరమణ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి

**కొయ్యూరు:** ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయుల పోస్టులతో పాటు డీఈవో, డిప్యూటీ డీఈవో పోస్టులను పీజీహెచ్‌ఎంలతో భర్తీ చేయాలని గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేసింది. సంఘం ప్రతినిధులు సూర్యనారాయణ, రామరాజు, నీలకంఠం తదితరులు విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై న్యాయ పోరాటం చేస్తామన్నారు.

## నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చర్యలు

**కూనవరం:** మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను ఏవో పి.శ్రీలక్ష్మి బుధవారం తనిఖీ చేశారు. రికార్డులు, స్టాకు పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ వ్యాపారులు నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తు చర్యలు తప్పవన్నారు. నిబంధనలు పాటించాలన్నారు. చినార్కూరు సచివాలయ సిబ్బంది సాయిప్రీతం ఉన్నారు.

## ముమ్మరంగా భూముల రీ సర్వే

**చింతపల్లి:** ప్రభుత్వం అమలు చేస్తున్న జగన్న భూహక్కు సర్వే ముమ్మరంగా చేపడుతున్నామని తహసీల్దార్ ప్రసాద్ తెలిపారు. 2021లో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఎంపిక చేసిన బాలాజీపేటలో సర్వే పూర్తయిందన్నారు. 43 ఎకరాలకు సంబంధించి ప్రభుత్వానికి నివేదించామన్నారు.

**మ్యుటేషన్‌పై అవగాహన అవసరం**

చింతపల్లిరూరల్:మ్యుటేషన్‌పై గిరిజనులకు అవగాహన కలిగి ఉండాలని సర్పంచ్ పుష్పలత అన్నారు. గిరిజనులకు మ్యుటేషన్‌పై అవగాహన కల్పించారు.ఎంపీటీసీ జయలక్ష్మి, ఆర్ఐ కృష్ణమూర్తి, వీఆర్‌వో కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రగ్గుల పంపిణీ



విద్యార్థినులకు రగ్గులు అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు జ్యోతి

**రాజవొమ్మంగి:** స్థానిక ఏపీ బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో 270 మంది విద్యార్థులకు రగ్గులు, జంబుఖానాలు, నోటు పుస్తకాలను జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి బుధవారం పంపిణీ చేశారు. పాఠశాలలో పాడైన మినరల్ వాటర్ ప్లాంట్‌కు మరమ్మతు చేయిస్తామన్నారు. ప్రిన్సిపాల్ ఆర్.వి.మోహన్ ఉన్నారు.

## బాధితులకు న్యాయం చేయాలి

**కూనవరం:** పంద్రాజుపల్లి గ్రామానికి సంబంధించి బుధవారం ప్రకటించిన ఇళ్ల జాబితాలో కొన్ని కుటుంబాల పేర్లు నమోదు కాలేదని, సమస్య పరిష్కరించాలని కోరుతూ సర్పంచ్ అభిరామ్ గ్రామస్తులతో కలిసి ఐటీడీఏ పీఓ రామశేషుకు వినతి పత్రం అందజేశారు. పీఓ స్పందించి సర్వే చేయిస్తామని హామీ ఇచినట్టు సర్పంచ్ చెప్పారు.

## విద్యాభివృద్ధికి సహకరించండి



ఎంపీపీ, జెడ్పీటీసీలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**చింతపల్లిరూరల్:** గిరిజన ప్రాంతంలో విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు మరింత మెరుగైన సేవలు అందించాలని ఎంపీపీ కోరాబు అనూషా దేవి, జెడ్పీటీసీ సభ్యుడు బాలయ్య అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం వారిని ఎంఈవో పనసల ప్రసాద్, ఉపాధ్యాయులు సన్మానించారు. విద్యాభివృద్ధి ఉపాధ్యాయుల చేతుల్లోనే ఆధారపడి ఉందని, అందరూ కృషి చేయాలని కోరారు.

COLLEGE OF ENGINEERING
(AUTONOMOUS)

# GAYATRI VIDYA PARISHAD COLLEGE OF ENGINEERING

**(Autonomous)**

Approved by AICTE, New Delhi and Affiliated to Andhra University
Re-accredited by NAAC with "A" Grade with a CGPA of 3.47/4.00
Madhurawada, Visakhapatnam - 530 048.
Website: www.gvpce.ac.in

EAPCET CODE : **GVPE**

## Placement Details - 2022 Graduated Batch

Total Offers : **1694**

Total Companies : **58**

Students selected above 10 Lakhs Package : **35**

Students Selected with above 4.5L : **528**

| Branch | Total Offers | Highest Package |
|---|---|---|
| Chemical | 34 | 4.20 |
| Civil | 63 | 4.20 |
| CSE | 598 | 44.00 |
| ECE | 456 | 8.91 |
| EEE | 109 | 8.25 |
| IT | 205 | 31.25 |
| MECH | 166 | 7.70 |
| MCA | 54 | 7.70 |

### High Package Offers

| Company | Highest Package | Offers |
|---|---|---|
| ADOBE | 44L | 01 |
| AMAZON | 15-44L | 14 |
| VM Ware | 28L | 03 |
| CISCO | 15L | 07 |
| NCR Corporation | 14L | 06 |
| Phenompeople | 10-12L | 04 |
| **TOTAL OFFERS** | | **35** |

## Our TOP recruiters - 2022

Infosys 205 | wipro 264 | Cognizant 419

TATA CONSULTANCY SERVICES 289 | Capgemini 107

IBM 46 | modak analytics 40 | ZenSar 61

## Placement Details - 2023 Graduating Batch (Till Date*)

Total Offers : **1564***

**Recruitment process ongoing :**

**Infosys, TCS NQT, Hexaware, Tech Mahindra, DXC Technology, Wipro & etc.,**

Students selected above 10 Lakhs Package : **36***

Students Selected with above 4.5L : **590***

| Branch | Total Offers | Highest Package |
|---|---|---|
| Chemical | 30 | 4.25 |
| Civil | 40 | 4.25 |
| CSE | 534 | 44.00 |
| ECE | 447 | 31.25 |
| EEE | 101 | 5.25 |
| IT | 188 | 10.28 |
| MECH | 178 | 5.75 |
| MCA | 44 | 5.75 |

### High Package Offers

| Company | Highest Package | Offers |
|---|---|---|
| AMAZON | 15 - 44L | 24 |
| CISCO | 15L | 02 |
| IBM | 11L | 02 |
| FACTSET | 10L | 08 |
| **TOTAL OFFERS** | | **36*** |

## Our TOP recruiters - 2023

Capgemini 398 | Cognizant 291

TATA CONSULTANCY SERVICES 366 (Waiting results of 310 Students through TCS NQT) | Infosys 92 Process ongoing and waiting test results for SP, DSE & SE


Mindtree 334 (Waiting results of 60 Students for 5 & 6.5LPA) | HYUNDAI MOBIS 30

Process ongoing : Infosys, TCS NQT, Wipro, Tech Mahindra, Hexaware, DXC Technology, Medha India, Darwinbox

**Training & Placement Programs for all the group institutions are organized together**

## Our Group Institutions

| Name of the Institute | EAPCET CODE | Percentage of Student Placed | Website |
|---|---|---|---|
| GVP College of Engineering for Women | GVPW | 93% | www.pvpcew.ac.in |
| GVP College for Degree & PG Courses (A) | GVPT | 82% | www.gvpcdpgc.edu.in |
| Satya Institute of Technology and Management | SGVP | 70% | www.sitam.co.in |



వైశ్యరాజు జ్యూయలర్స్
2nd ANNIVERSARY
Vizianagaram Branch
దీపావళి
సరికొత్త సంచలన ఆఫర్
10 గ్రా..కొనండి!
9 గ్రా..లకే చెల్లించండి!
BIS 916 Hall Marked JEWELLERY
T&C Apply....
గోల్డ్
డైమండ్
ప్లాటినం
సిల్వర్
DEZIGN SQUARE
9989017936 | 9010395396
vysyaraju® jewellers
Offer ends on Any Moment*
VISAKHAPATNAM 7469996999
GAJUWAKA 7255916916
VIZIANAGARAM 8516916916
RAJAM 9214916916
MVP COLONY SECTOR-3, SECTOR-6